నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

29 జనవరి 2025

పేజీలు 8




# మోగిన సివిల్స్ నగారా

***దేశంలో క్రేజీ పరీక్షల్లో ఇది ఒకటి. కేవలం డిగ్రీ ఉత్తీర్ణులైతే సరిపోతుంది. దేశంలో అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీకి నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2025 నోటిఫికేషన్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) విడుదల చేసింది.***

## సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఎగ్జామ్- 2025

**ఐఎఫ్ఎస్-2025**

ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్-2025 నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 150
- **పోస్టులు:** ఐఎఫ్ఎస్
- **అర్హతలు:** డిగ్రీలో యానిమల్ హజ్బెండరీ అండ్ వెటర్నరీ సైన్స్, బాటనీ, కెమిస్ట్రీ, జియాలజీ, మ్యాథ్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, జువాలజీ లేదా బీఎస్సీ అగ్రికల్చర్, ఫారెస్ట్రీ లేదా ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణత.
- **వయస్సు:** 2025, ఆగస్టు 1 నాటికి 21-32 ఏండ్ల మధ్య ఉండాలి.

**నోట్:** సివిల్స్, ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామ్స్‌కు ప్రిలిమ్స్ ఒకటే ఉంటుంది. మెయిన్స్ ఎగ్జామ్ మాత్రం వేర్వేరుగా నిర్వహిస్తారు.

- పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.



**మొత్తం ఖాళీలు 979**

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ

**పోస్టులు:**
ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్)

**గ్రూప్ ఏ సర్వీసెస్**

- ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్, ఇండియన్ సివిల్ అకౌంట్స్ సర్వీస్, ఇండియన్ కార్పొరేట్ లా సర్వీస్, ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్, ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్, ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్, ఇండియన్ పోస్టల్ సర్వీస్, ఇండియన్ పోస్ట్ &టెలీకమ్యూనికేషన్ అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ సర్వీస్, ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ట్రాఫిక్), ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (పర్సనల్), ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (అకౌంట్స్), ఇండియన్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సర్వీస్, ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (కస్టమ్స్&ఇండైరెక్ట్ ట్యాక్సెస్), ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఇన్‌కం ట్యాక్స్), ఇండియన్ ట్రేడ్ సర్వీస్.

**గ్రూప్ బీ సర్వీసెస్**

- ఆర్మ్‌డ్ ఫోర్సెస్ హెడ్‌క్వార్టర్స్ సివిల్ సర్వీస్. ఢిల్లీ, అండమాన్ అండ్ నికోబార్ ఐల్యాండ్, లక్షదీవులు, డామన్&డయ్యూ అండ్ దాద్రా&నగర్ హవేలీ సివిల్ సర్వీస్, డామన్&డయ్యూ అండ్ దాద్రా&నగర్ హవేలీ పోలీస్ సర్వీస్, పాండిచ్చేరి సివిల్ సర్వీస్, పాండిచ్చేరి పోలీస్ సర్వీస్.

**పరీక్ష విధానం**

- సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ రెండు దశల్లో ఉంటుంది.
- మొదటి దశలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) ఎగ్జామినేషన్. ఇది ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది.
- రెండో దశలో సివిల్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్ (రాతపరీక్ష, ఇంటర్వ్యూ)

**ఎవరు అర్హులు?**

- 2025, ఆగస్టు 1 నాటికి 21-32 ఏండ్ల మధ్య ఉండాలి.
- ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, పీడబ్ల్యూడీలకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**విద్యార్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.

**ఎన్నిసార్లు రాయవచ్చు?**

- జనరల్ అభ్యర్థులు 6 సార్లు, ఓబీసీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు- 9 సార్లు మాత్రమే రాయాలి. ఎస్సీ, ఎస్టీలకు పరిమితి లేదు. ఎన్నిసార్లయినా రాసుకోవచ్చు.

**ప్రిలిమినరీ ఎగ్జామ్**

- రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ 200 మార్కులు.
- పరీక్ష ఆబ్జెక్టివ్ విధానం (ఎంసీక్యూ)లో ఉంటుంది.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 0.33 మార్కులు కోత విధిస్తారు.
- పోస్టుల సంఖ్యను బట్టి ప్రిలిమ్స్‌లో అర్హత సాధించినవారిని మెయిన్స్‌కు ఎంపిక చేస్తారు.

**మెయిన్స్ ఎగ్జామ్**

- దీనిలో తొమ్మిది పేపర్లు ఉంటాయి. వీటిలో జనరల్ ఎస్సే, జనరల్ స్టడీస్, ఆప్షనల్ సబ్జెక్టులు ఉంటాయి. మెయిన్ పరీక్ష మొత్తం 1750 మార్కులకు నిర్వహిస్తారు. దీంతోపాటు 275 మార్కులకు ఇంటర్వ్యూ ఉంటుంది. మెయిన్, ఇంటర్వ్యూలో (2025 మార్కులు) వచ్చిన మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఫిబ్రవరి 11
**రాష్ట్రంలో ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, వరంగల్
**వెబ్‌సైట్:** https://upsc.gov.in